## అడల్ట్స్ ఓన్లీ కథ



# వల

బత్తుల గణేష్‌బాబు

''పెళ్లవని అమ్మాయిలకయితే తమ కన్యత్వం కోల్పోతామన్న భయం ఉంటుంది. నీలా పెళ్లయిన వాళ్లకు ఒకసారి ఒప్పుకొంటే వచ్చే ఇబ్బంది ఏముంది'' సూటిగా శూలాల్లా వత్సల గుండెల్లో దిగాయి ఆ మాటలు.

''పైగా మనం కలిసేది ఒక్కసారే కదా. ఎవ్వరికీ తెలిసే అవకాశం లేదు; నువ్వు విజయవాడ వెళ్లిపోతావు కాబట్టి.. నీ ఇష్టం వద్దనుకొంటే ఇక్కడే ఉండిపోవచ్చు'' మరలా అన్నాడు వత్సల పనిచేసే కంపెని బ్రాంచి మేనేజర్ వేణుగోపాల్.

''అదేంటి సార్.. విజయవాడ బ్రాంచిలో ఒకాయన ఇక్కడకు రావడానికి సిద్ధంగా ఉన్నాడు కదా'' అంది బేలగా.

''హైదరాబాద్‌లో మన కంపెనీకి మూడు బ్రాంచీలున్నాయి. విజయవాడలో ఒక్కటే ఉంది. నువ్వు వెళ్లాలంటే విజయవాడలో అక్కడికే వెళ్లాలి. కానీ ఇక్కడ మిగిలిన బ్రాంచీల నుంచి మరో ఇద్దరు సిద్ధంగా ఉన్నారు అక్కడికి వెళ్లడానికి. ప్రస్తుతం నీ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ నా చేతుల్లోనే ఉన్నాయి'' నా నుంచి తప్పించుకోలేవు అన్నట్లు చూస్తూ అన్నాడు.

మౌనంగా తన సీటు దగ్గరకొచ్చేసింది వత్సల.

వత్సల, ఆమె భర్తా హైదరాబాదులోనే వేరు వేరు కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తుండేవారు. వత్సల భర్త సొంత ఊరు విజయవాడ. అక్కడ సొంత ఇల్లు కూడా ఉంది. సొంతవాళ్ళకు దగ్గరగా ఉండొచ్చని ఈమధ్యే అక్కడకు ట్రాన్స్‌ఫర్ చేయించుకొన్నాడు.

తర్వాత అతను వత్సల పనిచేసే కంపెనీ విజయవాడ బ్రాంచీలో ఆరా తీయగా ఒకతను హైదరాబాదు రావటానికి సిద్ధంగా ఉన్నాడు. కానీ వత్సల మేనేజర్ ఆమె తనతో ఓ రాత్రి గడిపితేకాని ట్రాన్స్‌ఫర్ వీలుకాదు అంటున్నాడు.

విజయవాడలో జాయిన్ అయిన తన భర్త అక్కడ నుంచి ఫోన్ చేస్తే మాత్రం ''టెక్నికల్‌గా ఇంకా క్లియరెన్స్ రాలేదు'' అంటోంది వత్సల.


మేనేజర్ ప్రవర్తన చాలా బాధగా, అవమానంగా ఉందామెకు.

ఆఫీస్‌లో కూర్చొని బాధను కంట్రోల్ చేసుకొంటూ బాధ పడటం ఇష్టంలేక లేచి మరలా మేనేజర్ రూంలో కెళ్లింది.

''ఒప్పుకొన్నట్లేనా?'' ఆత్రంగా అడిగాడు.

''తలనొప్పిగా ఉంది, ఓ గంట పర్మిషన్ ఇస్తే దగ్గరలో నా ఫ్రెండ్ ఇల్లు ఉంది. ఓ గంట రెస్ట్ తీసుకు వస్తాను'' అంది.

''వెళ్లు. ఇక రానక్కర్లేదు. రేపు మనిద్దరికీ అనుకూలమైన నిర్ణయంతో రా'' అన్నాడు. వత్సలకు నిజంగానే తలనొప్పిగా ఉంది.



★ ★ ★

మర్నాడు వేణుగోపాల్ ఆఫీస్‌కు రాగానే వత్సలను తన రూంకి పిలిపించి ''ఏం నిర్ణయించావ్?'' అని అడిగాడు.

''నేను ఒక్కదానిని ఇక్కడ ఉండటం మావారికసలు ఇష్టం లేదు. ఆయన వెళ్లి అప్పుడే మూడు వారాలయింది''

''అవును పాపం చాలా ఇబ్బంది పడుతుంటుంటావు నువ్వు ఇక్కడ, అతనక్కడ ఉండటం వల్ల'' ఓరగా ఆమెనే చూస్తూ

అన్నాడు.

''ఎక్కడా మీరు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ నా చేతికివ్వందే ఎలా వెళ్లటం''

''మరి నా మాట ఏం చేసావ్?''

''స్కూలు పిల్లాడికి పాఠంలా విడమరచి చెప్పాలా ఒప్పుకొన్నట్లు'' నవ్వుతూ అంది.

''నీ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ రెడీగా నా దగ్గరే ఉన్నాయి- ఈ రాత్రికి నువ్వు ఒప్పుకొంటే రేపు రాత్రికి విజయవాడలో ఉంటావ్'' అన్నాడు ఆనందంగా.

''అయితే ఓ ఇబ్బంది! ప్రస్తుతం మేము ఉంటున్న ఇల్లు ప్రక్క పోర్షన్‌లో ఓ వృద్ధ దంపతులు ఉన్నారు. కొడుకు, కోడలు లోపల ఉంటే వీళ్ళు అర్ధరాత్రి వరకూ వరండాలో కూర్చొని మాట్లాడుకొంటూనో, పురాణాలు చదువుతూనో గడుపుతారు. మనం వారి కంట్లో పడితే నా కాపురం కూలినట్లే''

''ఇప్పుడెలాగ'' పదడుగుల దూరంలో స్వర్గం ఉన్నా, స్వర్గానికి తనకీ మధ్య అగాధం ఉన్నట్లు ఫీలయ్యాడు వేణుగోపాల్.

''నా ఫ్రెండ్ వాళ్ళు ఈమధ్య ఓ ఫ్లాట్ కొన్నారు. అయితే వేరే చోట వాళ్ల పాత ఇల్లు అలాగే ఉంది. అమ్మకానికి పెట్టారు కానీ సరైన రేటు రాక చూస్తున్నారు. మనం అక్కడ కలవటం మంచిది. సౌకర్యాలు పెద్దగా లేకపోయినా మా ఇంటికంటే, హోటల్ రూం కంటే అక్కడ ప్రైవసి ఎక్కువ, ఏమంటారు?''

''నువ్వు రమ్మంటే అండమాన్, ఆఫ్రికాలకయినా వస్తాను'' అన్నాడు కళ్ళతోనే ఆమెను తడుముతూ. ''రాత్రి ఎనిమిది గంటలకు ఈ అడ్రస్‌కు రండి'' ఓ కాగితం ఇచ్చి చెప్పింది.

అడ్రస్ కాగితం అందుకుంటూ ఆమె చేతిని పట్టుకొని ముందుకు లాగబోయాడు. వత్సల ఒడుపుగా తప్పించుకొని ''అంత ఆత్రం పనికి రాదు సార్. డోర్ తీసుకుని ఎవరైనా లోనికొస్తే నేను చులకనయిపోనూ'' అంది.

ఆ తర్వాత వేణుగోపాల్ సాయంత్రం వరకూ ఊహలలోనే గడిపాడు. రాత్రి అనుకొన్న సమయానికి వత్సల ఇచ్చిన అడ్రస్‌కు చేరుకొన్నాడు. గుమ్మం బయట నిలబడ్డ వత్సల ''మీరు ఇల్లు కనుక్కోవడానికి ఇబ్బంది పడకూడదని ఇక్కడ ఉండి ఎదురుచూస్తున్నాను'' అంది.

ఇద్దరూ లోపలకు వెళ్లారు. వత్సల కేండిల్ వెలిగిస్తూ ''మా ఫ్రెండ్‌వాళ్ళు కొత్తఇంటికి వెళ్లిన హడావిడిలో దీని కరెంట్ బిల్ కట్టలేదు. దాంతో సప్లయి తీసేసారు'' అంది.

''కరెంట్‌తో మనకి పనేం ఉంది''

''మీరు కాస్సేపు రిలాక్స్ అవండి, మీ కోసం ఎదురుచూడ్డంతో స్నానం చేయలేదు చేసి వస్తాను''

''త్వరగా వచ్చేయి''

''విస్తరి ముందుకూర్చొని వడ్డించేలోగా కంగారు పడతారే'' అని ఇంటికి సెపరేట్‌గా ఉన్న బాత్‌రూంలోకెళ్లింది.

వేణుగోపాల్ మంచంపై పడుకొని కలగబోయే ఆనందాన్ని తలచుకొంటూ కొద్దిసేపు గడిపాడు.



## అభిరుచి

**కా**లం కలిసి రావాలిగానీ ఎన్నో అవకాశాలు మన తలుపు తడతాయి. ఇప్పుడు ఈ అవకాశాల వరదలో కొట్టుమిట్టాడుతోంది ప్రియాంకాచోప్రా. 'బ్లఫ్ మాస్టర్' చిత్రంతో అందరి దృష్టిలో కొచ్చిన ఈ భామ ఆ చిత్రంలో నలుగురు బ్యాచిలర్స్‌ని ఆకట్టుకోవడానికి నానా ప్రయత్నాలు చేసింది. 'సినిమా రంగంలో ప్రేక్షకుల అభిరుచులు మారుతుంటాయి. ఒకరికి మంచి ఆదరణ లభిస్తే కొన్నాళ్లకి వేరొకరు ఆ స్థానంలోకొస్తారు అంతే' అంటోంది ప్రియాంకాచోప్రా. ఇంతకీ ఈమె నెంబర్ ఎంతో చెప్పడం లేదు.

చివరికి వచ్చేసిన కొవ్వొత్తిని చూసి ఈ లోకంలోకి వచ్చాడు. గదంతా వెదికాడు. ఇంకొకటి కన్పించలేదు. కిటికీ తెరిచాడు. వెన్నెల అంతగా లేదు.

అంతలో ఓ పిల్లగాలి సుగంధాన్ని తనతో తీసుకొచ్చింది. గుమ్మం వైపు చూసాడు. ఛాయా మాత్రంగా కన్పించింది ఆమె.

''ఇంకో కేండిల్ ఉందా'' అడిగాడు.

''ఊహు!'' తలుపు వేసి నెమ్మదిగా అతని దగ్గర కొచ్చింది.

''లైటుంటే ఇంకా బావుండుననుకో'' అంటూ ఆమెను దగ్గరకు తీసుకొన్నాడు.

అప్పటివరకూ అణగి ఉన్న అతని ఉద్రేకం ఒక్కసారిగా గట్టుతెంచుకుంది. ఆమె పాలభాగం నుంచి, అరిపాదం వరకూ ముద్దులతో ముంచెత్తాడు. ''అరె! నీకు కుడికాలి చిటికెన వేలు లేదా?''

''ఊహు''

''ఆఫీసుకు పాదాలు మునిగే వరకూ చీరకట్టుకొస్తావు కదా. ఎలా కన్పిస్తుందిలే.''

సుమారు మూడు గంటల సేపు గడిపి ''రాత్రంతా ఉండాలని ఉంది కాని ఇంటి దగ్గర అనుమానం వస్తుంది'' అని వెళ్లిపోయాడు.

★ ★ ★

మర్నాడు వత్సల ఆఫీసుకు వెళ్లగానే వేణుగోపాల్ ఆమెను తన రూంకు పిలిపించి ఓ కవర్ ఆమె చేతిలో పెట్టి ''నీ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్'' అన్నాడు.

కవర్ తీసుకొని ''థ్యాంక్స్'' అనకుండానే వెనుదిరిగింది వత్సల. అతడూరుకోలేదు.

''మన లైఫ్‌లో నిన్న రాత్రి ఇంకాస్త ముందు వచ్చి ఉంటే ఈపాటికి విజయవాడలో ఉండేదానివి'' అన్నాడు.

''అవును. నా ఫ్రెండ్‌కి ఇంకాస్త ముందే మీ సంగతి చెప్పి ఉంటే ఇంకాస్త త్వరగా వెళ్లేదానిని''

''అంటే?''

''నాకో ఆలోచన వచ్చిందికాని, దాని ఆచరణ ఎలా అనుకొంటూ నా ఫ్రెండ్‌తో ఆ విషయం చెప్పాను. దాని తమ్ముడి సాయంతో అది నెరవేరింది'' అంటూ రూం బయటకు వెళ్లి ఒక ఇరవైయేళ్ళ అమ్మాయిని లోపలకు తీసుకొచ్చింది. ''రాత్రి మీరు స్వర్గం సరిహద్దు దాటి వెళ్లింది ఈమెతోనే'' అంది.

''ఎవరీమె?''

''కాల్‌గర్ల్!''

తెల్లబోయాడు కానీ అంతలోనే తేరుకుని అడిగాడు.

''నలుగురికీ చెబుతానేమోనని మరలా ఈ నాటకం ఆడుతున్నావా''

వత్సల చిన్నగా నవ్వింది.

''ఆ ఇల్లు ఈమెదే. చీకట్లో గుర్తుపట్టకుండా కరెంట్ మెయిన్ ఆపి కేండిల్స్ లేకుండా చేసాం. ఎక్కువ మాట్లాడకూడదని కూడా ఈమెతో చెప్పాం''

''చూడు నా కుడికాలికి చిటికెన వేలు లేదు'' అని చీర కొంచెం పైకెత్తి చూపిందా అమ్మాయి.

వేణుగోపాల్ అయోమయంగా చూడసాగాడు. అప్పుడామె వత్సలతో ''గురుడికి ఇంకాస్త అనుమానంగా ఉంది. మీరు కాస్త బయటకు వెళ్లి నిలబడండి. రాత్రి జరిగింది జ్ఞాపకం చేస్తాను'' అంది.

వత్సల వెళ్లగానే ఆమె అతనికి దగ్గరగా వచ్చి రాత్రి తమకిద్దరికీ మాత్రమే తెలిసిన విషయాలు సవివరంగా చెప్పింది.

వేణుగోపాల్ ముఖం అవమానంతో కృంగిపోయింది. వత్సల తలుపుపై తట్టి ''రావచ్చా'' అంటూ వచ్చింది.

''వెళ్లొస్తాను సార్, ఎప్పుడైనా మీకుగాని విజయవాడ ట్రాన్స్‌ఫర్ అయితే అక్కడ కలుద్దాం'' అంది. గది దాటుతూ... ''ఆఫీస్ అడ్రస్ కనుక్కోలేకపోయావా ఆలశ్యంగా వచ్చావ్'' అడిగిందామెను వత్సల.

''కాదు, హాస్పిటల్‌కు వెళ్లాను హెచ్.ఐ.వి. టెస్ట్ కోసం బ్లడ్ శాంపిల్ ఇవ్వడానికి''

ఆ చివరి మాటలు విన్న వేణుగోపాల్ గుండె ఒకసారి ఆగి మరలా కొట్టుకోసాగింది.

☆




## అక్కరకొస్తుందా?

**ఈమధ్య ఓ అందాలభామ గురించే అంతా చర్చించుకున్నారు. కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పేందుకు జరిగిన వివిధ ఫంక్షన్స్‌లో విశేషంగా పాల్గొన్నారు సినీతారలు. నేహాధుపియా కూడా తనవంతు పార్టిసిపేషన్ చేసింది. సినిమాల్లో నటించడం ప్రారంభించినప్పటినుంచీ బొద్దుగా తయారైపోయిన ఈ భామ డైటింగ్ చేస్తూ కొత్త అందాలకి శ్రీకారం చుడుతోంది. ఈ అందం ఆమెకి అక్కరకి వస్తుందంటారా?**

